TIMES OF VARTHA (02-09-2025)madkm_times of varha main (13-2).qxd 9/13/2025 7:26 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 13 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 46 పేజీలు 08 వెల : 6/-


## 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మోదీ, ఖర్గే, కేంద్ర మంత్రులతో పాటు మాజీ ఉపరాష్ట్రపతులు వెంకయ్య, అన్సారీ, ధన్‌ఖడ్ , చంద్రబాబు, పవన్ కల్యాణ్ హాజరు
- హాజరు కాని రాహుల్ గాంధీ, ఇతర విపక్షాల నేతలు



**న్యూఢిల్లీ:** భారత 15వ ఉపరాష్ట్రపతిగా చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో పదవీప్రమాణం చేయించారు. రాధాకృష్ణన్ తమిళ సంప్రదాయ దుస్తులు, ఎర్ర కుర్తా ధరించి వచ్చిన ఆయన.. భగవంతుడిపై ఆంగ్లంలో ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, చంద్రబాబు సహా ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతులు వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ, పార్లమెంటు సభ్యులు కూడా పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ సైతం సతీసమేతంగా హాజరవడమే గాక.. అందరినీ నవ్వుతూ పలకరించడం గమనార్హం. వెంకయ్య పక్కనే ఆసీనులయ్యారు. జూలై 21న రాజీనామా చేశాక ఆయన బహిరంగంగా కనిపించడం ఇదే ప్రథమం. అనారోగ్య కారణాలతో ఆయన రాజీనామా చేయడం వల్లే ఈ నెల 9న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగడం, రాధాకృష్ణన్ 'ఇండీ' కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం తెలిసిందే. ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేసిన రాధాకృష్ణన్ ఇక రాజ్యసభ చైర్మన్‌గానూ వ్యవహరించనున్నారు. 2030 సెప్టెంబరు 11 వరకు ఆయన పదవిలో కొనసాగుతారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ మాత్రమే కనిపించారు. ఖర్గేతో రాధాకృష్ణన్ కరచాలనం చేశారు. మిగతా ప్రతిపక్షాల నేతలెవరూ రాలేదు. 2022లో ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ప్రమాణ స్వీకారానికి కూడా విపక్ష నేతలెవరూ హాజరుకాకపోవడం గమనార్హం. కాగా.. ప్రమాణస్వీకారం అనంతరం రాధాకృష్ణన్ రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. సదైవ్ అటల్ (స్మారక చిహ్నం) వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయికి, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ స్మారక చిహ్నం వద్ద, కిసాన్ ఘాట్ వద్ద మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌కు నివాళులు అర్పించారు. ఆ తర్వాత రాజ్యసభ చైర్మన్ చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ స్వాగతం పలికారు. అనంతరం పార్లమెంటు ప్రాంగణంలోని ప్రేరణాస్థల్ వద్ద దేశ ప్రసిద్ధ నేతలు, స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్తల విగ్రహాలకు ఆయన నివాళులు అర్పించారు.

మోదీ అభినందనలు : కొత్త ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తన పదవీకాలాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ప్రజాజీవితం, ప్రజాస్వామ్య విలువలకు ఆయన జీవితాంతం కట్టుబడుతూ వచ్చారని 'ఎక్స్'లో పేర్కొన్నారు. దేశ నిర్మాణం, సామాజిక సేవ, ప్రజాస్వామ్య విలువల బలోపేతానికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.



## యూరియా వస్తోంది



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రానికి మరో నాలుగు రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా సరఫరాలపై వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, కమిషనరేట్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సిఎల్) తిరిగి పునరుద్ధరించేలా మరోసారి కేంద్రాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్రంలోని రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. బుధవారం ఒక్కరోజే పలురకాల కంపెనీల నుంచి 11, 930 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రానికి 23000 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, శనివారం వరకు సిఐఎల్, ఐపిఎల్, ఆర్‌సిఎఫ్, జిఎస్ఎఫ్‌సి, ఎస్‌పిఐసి కంపెనీల ద్వారా మరో 5,680 మెట్రిక్ టన్నులు రానున్నాయని మంత్రి వెల్లడించారు. దీంతో పాటు రాబోయే నాలుగు రోజుల్లో ఐఎఫ్ఎఫ్‌సివో, ఎంసిఎఫ్ఎల్, సిఐఎల్ కాకినాడ, ఎస్‌పిఐసి, క్రిబ్కోలతో పాటు కంపెనీల నుంచి 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానున్నదని మంత్రి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రానికి వివిధ ఎరువుల కంపెనీల నుంచి 11 రేకులు రవాణాలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎరువులు మిర్యాలగూడ, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, తిమ్మాపూర్, వరంగల్, సనత్ నగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరుకుంటాయని, క్రమంగా జిల్లాలకు చేరుతాయని తెలిపారు. దీంతో పాటు 12 నుంచి 18వ తేదీ వరకు మరో 11 రేకులు రాకకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. రైతులకు ఎరువుల పంపిణీ అంతరాయం లేకుండా ఉండేందుకు రైతు వేదికలలో సేల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎరువులు రాగానే వాటిని వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## నేపాల్ నూతన ప్రధానిగా సుశీలా కర్కి



ఖాట్మాండు : నేపాల్ కొత్త ప్రధానిగా సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి శుక్రవారం రాత్రి 8.45గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష కార్యాలయం సమాచార శాఖ అధికారి అర్చనా ఖడ్కా ఈ విషయాన్ని ధృవీకరించారు. దేశ తొలి మహిళా చీఫ్ జస్టిస్‌గా రికార్డు సృష్టించిన సుశీలా కర్కి ఇప్పుడు దేశ తొలి మహిళా ప్రధానిగా కూడా చరిత్ర సృష్టించనున్నారు. సోషల్ మీడియాపై నిషేధంతో తలెత్తిన నిరసన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా రూపుదిద్దుకుని, హింసాత్మకంగా మారడంతో కె.పి.శర్మ ఓలి ప్రభుత్వం రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో దేశంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న రాజకీయ అనిశ్చితికి ముగింపు పలుకుతూ శుక్రవారం కొత్త ప్రధాని నియమితులయ్యారు. ఆందోళన చేసిన జనరేషన్ జడ్ నాయకులు, నేపాల్ ఆర్మీ, అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడల్ మధ్య సుదీర్ఘంగా, బృహత్తరంగా చర్చలు సాగిన అనంతరం ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా పార్లమెంట్‌ను రద్దు చేస్తారు.

## సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

- ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి
- గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతున్న సింగరేణి
- డిప్యూటి సిఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు- వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

## గోదావరి తీరప్రాంతాల్లో పుష్కర ఏర్పాట్లు చేయండి

ఏకకాలంలో రెండులక్షల మంది స్నానాలు చేసేలా ఘాట్ల నిర్మాణాలు

శాశ్వత ప్రాతిపదికగా అభివృద్ధి పనులు..ఆలయాలనూ తీర్చిదిద్దండి

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
గోదావరి తీరప్రాంతాల్లో పుష్కరాల ఏర్పాట్లను శాశ్వత ప్రాతిపదికగా చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఏకకాలంలో రెండులక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. 2027 జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయనీ, ఇప్పటి నుంచి 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నాహకాలపై శుక్రవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవిందహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్కరాల ప్రణాళికల్ని అధికారులు సీఎంకు వివరించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముందని తెలిపారు. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమం త్రికి వివరించారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ గోదావరి తీరం వెంట ఏకకాలంలో రెండు లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించేలా ఘాట్ల నిర్మాణాలు శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ధర్మపురి, కాళేశ్వరం వంటి ప్రధాన ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలనీ, పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం

## 15 నుంచి వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కానందుకు నిరసనగా ఈ నెల 15 నుంచి వృత్తి విద్యా కళాశాలల నిరవధిక బంద్ చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) ప్రకటించింది. ఇంజినీర్స్ డే సందర్భంగా ఈ నెల 15 నుంచి ఇంజనీరింగ్ సహా ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ, నర్సింగ్, బి.ఇడి తదితర 200 కళాశాలలు బంద్‌లో పాల్గొంటాయని ఫెడరేషన్ చైర్మన్ రమేష్ వెల్లడించారు. ఈ కాలేజీల్లో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వృత్తి కాలేజీల బంద్‌పై శుక్రవారం ఫెడరేషన్ నాయకులు రమేష్, కృష్ణారావు, సునీల్‌కుమార్, రాందాస్ తదితరులు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో బంద్ పాటించాలని నిర్ణయించామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈనెల 30లోగా పెండింగ్‌లో ఉన్న రూ. 10 వేల కోట్ల బకాయిలు విడుదల చేస్తే, దసరా తర్వాత యధావిధిగా కాలేజీలు



కొనసాగుతాయని, లేనిపక్షంలో నిరవధిక బంద్ కొనసాగిస్తామని హెచ్చరించారు. అయితే రూ.1200 కోట్లకు ఇప్పటికే టోకన్లు విడుదలయ్యాయని, వెంటనే ఆ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండుగకు కూడా తమ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దీనస్థితిలో ఉన్నామని, దాంతో సిబ్బంది నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025


## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూల్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నిరసన**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా 210 కోట్లకు పైగా పేరుకుపోయిన బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో సుభాష్ నగర్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కి సంబంధించిన నిధులను గత మూడు సంవత్సరాలుగా నిధులను విడుదల చేయటం లేదని పేద విద్యార్థులపైన ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థులే పుస్తకాలు యూనిఫామ్ లు కొనుక్కుంటున్నారని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్ స్కూల్స్ పాఠశాలలు మేము నిర్వహించలేమని చేతులెత్తేస్తున్నారని అన్నారు. పేదల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విద్యార్థులు చదువుకునే స్కీమ్ కి నిధులు కేటాయించకపోవటం వారిపై ఆర్థిక భారమేనని అన్నారు. ఈ స్కీమ్ కింద ఎస్సీ, ఎస్టీకి చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే లక్ష్యంలో ప్రైవేట్ పాఠశాలలో విద్యను అందిస్తున్నారు కానీ వాటికి బిన్నంగా ఈరోజు ప్రభుత్వం వ్యవహరిస్తూ పెండింగ్ బకాయిలు చేయకపోవటం వలన విద్యార్థుల తల్లితండ్రులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జిల్లాలో 9 కోట్లకు పైగా పెండింగ్ ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు మనోజ్, సాయి కిరణ్, వంశీ, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వజనిక్ కమిటీ అధ్యక్షులుగా నంద్యాల శ్యామ్



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం ఆవరణలో శుక్రవారం సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా నంద్యాల శ్యామ్ ను ఎన్నుకున్నారు. చక్రేశ్వర శివాలయం ఆవరణలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా సురేష్, శ్యామ్, పవన్, మహేష్ లు పోటీ పడ్డారు. గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా నంద్యాల శ్యామ్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజులదేవి పవన్, కోశాధికారిగా సందీప్, ఉపాధ్యక్షుడిగా సురేష్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో విధి వంచితులకు సపర్యసేవలు

**మానవత్వంచాటిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ





గత కోన్ని రోజులుగా అనారొగ్యంతో మతిస్థిమితం కోల్పోయి మల మూత్రాలు, ఒంటికి పిడుచలు కట్టుకుపోయి దుర్గదపు వాసనలో దయనీయ స్థితిలో ఉన్న అనాథలకు సపర్యసేవలు చేసింది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ. పెరిగిన గడ్డం.. అట్టలు కట్టిన జుట్టు.. చిరిగిన బట్టలతో అస్తవ్యస్తంగా పడిఉన్న విధి వంచితులకు కేశాలను తోలగించారు. అనంతరం శుభ్రంగా స్నానం చేయించి కోత్త దుస్తులు తొడిగించారు. ఒంటిపై పుండ్ల నుంచి రక్తం కారుతు నరకయాతన అనుభవిస్తున్న అనాథ విధి వంచితులు వారి అలాన పాలన చూసుకునే నాథుడే లేరు. అలాంటి వారిని మాములు మనుషులుగా చేస్తు అండగా నిలుస్తుంది ఈ ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ బృందం. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా హిందువు యువత స్వచ్ఛంద సేవా సంస్థ బృందం చేపట్టిన ఈ మానవీయ కార్యక్రమానికి నిజామాబాద్ పట్టణంలోని 1వ ఠాణా పోలిస్ సిబ్బంది, రైల్వే పోలీస్ సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, జంగం రాజు, సుజాత, లాస్య, తదితరులు పాల్గొన్నారు.

## డిఫాల్ట్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చెయ్యండి

**వీడియో కాన్ఫరెన్స్ లో**

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై నిబంధనల మేరకు రెవెన్యూ రికవరీ యాక్టును అమలుపర్చాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తహసీల్దార్ లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. డిఫాల్ట్ మిల్లర్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, వారి నుండి రావాల్సిన మొత్తం ఎంత, ఇప్పటి వరకు ఎంత రికవరీ చేశారు తదితర వివరాలను ఒక్కో డిఫాల్ట్ రైస్ మిల్ వారీగా సంబంధిత మండల తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లులతో పాటు, మిల్లర్లకు చెందిన ఆస్తులను బ్లాక్ చేయించాలని, అవసరమైతే ఆస్తులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యకు తీసుకోవాలని కలెక్టర్ కరాఖండిగా తేల్చి చెప్పారు. సీ.ఎం.ఆర్ నిధులు పూర్తి స్థాయిలో రికవరీ కావాల్సిందేనని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకనుంచి తాను సీఎంఆర్ రికవరీపై ప్రతీ వారం సమీక్ష జరుపుతానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించాలని అన్నారు. ఈ సందర్భంగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, సభ్యుల పేర్లను చేర్చాలని కోరుతూ వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి ఆమోదం తెలుపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ డీ–సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## "వ్యర్థాలను డిస్పోస్ చేయని ఆసుపత్రులపై చర్యలు"

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**పడకల్ శివారులో మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆసుపత్రుల వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సరైన విధానంలో డిస్పోస్ చేయని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామ శివారులో శ్రీ మెడికేర్ సర్వీసెస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రతి రోజు ఎన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వ్యర్థాలను సేకరిస్తున్నారు, వాటిని ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో 900 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కొనసాగుతుండగా సగానికి పైగా ఆసుపత్రుల నుంచి వ్యర్థాలను సేకరించడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రుల వ్యర్థాలను హాస్పిటల్స్ నుంచి ఏజెన్సీ వారు ప్రతిరోజూ సేకరిస్తూ ఈ ప్లాంట్ లో నిర్వీర్యం చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. మెడికల్ వేస్టేజీని పక్కాగా సేకరించని కారణంగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన అనేక మంది వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరంగా పరిణమిస్తుందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీకి వ్యర్థాలు అందించని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ మెడికల్ వేస్టేజీ విషయంలో అమలు చేయకపోతే అలాంటి ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అదేవిధంగా ఒప్పంద సేవలు కలిగి ఉన్న జిల్లాలోని అన్ని ఆసుపత్రుల నుండి వ్యర్థాలను కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతిరోజు సేకరించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఒకవేళ వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యర్థాలను నిర్వీర్యం చేసే పనులలో పాల్గొంటున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్యాల బారిన పడకుండా తగిన టీకాలు ఇప్పించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఏజెన్సీ పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరపాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ.ఈ మానసను ఆదేశించారు.

## యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

**15న కామారెడ్డిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలి**

**మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ కారణమని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, క్రీడలు, యువజన సర్వీసెస్ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. నగరంలోని బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడారు. రాష్ట్రానికి సరిపడంత యూరియా పంపకుండా కేంద్రం ద్రోహం చేస్తుందని, దీంతో తెలంగాణ రాష్ట్ర రైతుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటివరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని, ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండిస్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై, నిధులపై, యూరియా సరఫరా పై మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈనెల 15 న నిర్వహించబోయే బీసీ డిక్లరేషన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి వాకటి శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కట్టుబడిందని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. బీసీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లుకు ఇంకా గవర్నర్ ఆమోదం తెలుపలేదని, దీనిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు. కామారెడ్డి లో నిర్వహించబోయే సభ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలపై ప్రకటన చేస్తామని మంత్రి వాకాటి తెలిపారు. జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ ఉండాలనేది రాహుల్ గాంధీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్ సాధించిన తర్వాతే సంస్థాగత ఎన్నికలకు వెళ్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చూస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించమని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీలను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్యూ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషనర్లకు ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లాలోని పలువురు హాస్టల్ వార్డులపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పిడిఎస్యూ ఆధ్వర్యంలో పలువురు వార్డెన్లపై శుక్రవారం హైదరాబాద్ లోని సంక్షేమ భవన్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ మాట్లాడుతూ, జిల్లాలోని దొనబండ హాస్టల్ లో పనిచేస్తున్న వార్డెన్ సురేష్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సమయపాలన పాటించకుండా, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గత సంవత్సరం 2024లో విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ బిల్లులు విద్యార్థులకు ఇవ్వకుండా తన సొంత వాడుకున్నాడన్నారు. సురేష్ పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా అతనికి సురేష్ కు ఏసిడబ్ల్యూఓ పోస్ట్ కు ఇవ్వడం సరైనది కాదని తెలిపారు. తక్షణమే సురేష్ కు ఆ పోస్టింగ్ తొలగించి, ఆయనను విధుల నుంచి తొలగించాలని కోరారు. జిల్లాలోని లక్షట్టీపేట్ మండలంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ విధుల పట్ల నిర్లక్ష్యం ఉండటంతో పాటు సమయపాలన పాటించకుండా, మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వలన హాస్టల్లోని విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, హాస్టల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తక్షణమే వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత సంవత్సరం విధులు నిర్వహించిన నైతం శ్రీనివాస్ విద్యార్థుల పట్ల, టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫోకో కేసు నమోదు అయినప్పటికీ, హెచ్ఎం ని ఇంకో పాఠశాలకు బదిలీ చేశారే తప్ప, విధుల నుండి తొలగించలేదని, తక్షణమే నైతం శ్రీనివాస్ ను విధుల నుంచి తొలగించి, రెండు కేసులైన నైతం శీనివాస్ ను రిమాండ్ కి తరలించాల్సిందిగా డిమాండ్ చేశారు. వార్డెన్ లపై చర్యలు తీసుకొని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025
3

# జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు, సంక్షేమ హాస్టల్ కు నూతన భవనాలను నిర్మించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం**

**విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారికి వినతిపత్రం అందజేత**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ శిథిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కు సమస్యలుతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అర కొర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని రఘురాం అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, కుషాల్, సుభొద్, టోకు పాల్గొన్నారు.

## నాగిలిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన చింతకాని మండల హౌసింగ్ ఏఈ సుప్రియ , గ్రామ సెక్రెటరీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ,ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కోశాధికారి పంది మురళీకృష్ణ , ఇతర లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా హౌసింగ్ ఏఈ లబ్ధిదారులకు తగు సూచనలు చేసి ఇంటి నిర్మాణాలను తొందరగా నిర్మాణం చేసుకోవాల్సిందిగా సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారం (బి) లో క్రీడా సామాగ్రి వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ధర్మారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడ సామాగ్రిని అందజేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ టి. విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. క్రీడాదాత ప్రముఖ పారిశ్రామికవేత్త, అభినవ దానకర్త ఏనుగు దయానంద్ రెడ్డి సుమారు రూ.50వేల విలువగల క్రీడా సామాగ్రిని ఇటీవల బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ధర్మారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా నాయకి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ క్రీడా సామాగ్రిని అందజేసినందుకు ఏనుగు దయానంద రెడ్డికి, క్రీడా సామాగ్రిని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని ఉన్నత, ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటివరకు 100 పాఠశాలలకు అందించినందుకు దయానంద రెడ్డికి, ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందుకు బాల్కొండ ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, సంధ్యారాణి, హేమలత, రత్నకుమారి,వేణుగోపాల్, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి...

- పోస్టు మార్టం గది ఎదుట కార్మికుల ధర్నా
- 50లక్షల ఎక్స్గ్రేషియా,పొలం,ఉద్యోగం ఇవ్వాలి
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి
- జిపి కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్....

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా అస్పత్రిలోని పోస్టు మార్టం గది ఎదుట మృతుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. జిపి కార్మికులకు సంబంధంలేని పనులను చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల జేఏసి నాయకులు అన్నారు.మరణించిన కార్మిక కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా, రెండు ఎకరాల పొలం ఇందిరమ్మ ఇల్లు, కుటుంబ సభ్యులకు ఉద్యోగము కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. బోధన్ మండలం బిక్నెల్లి గ్రామంలో జీపీ కార్మికులుగా పనిచేస్తున్న బి బాలాజీ, బి యాదు లతో జీపీ కి సంబంధం లేనటువంటి కరెంటు స్తంభాలను రాంపూర్ సబ్ స్టేషన్ నుండి బిక్నెల్లి గ్రామానికి ట్రాక్టర్ పైన తీసుకురావాలని గ్రామ కార్యదర్శి ఆదేశాల మేరకు ట్రాక్టర్లో 10 స్తంభాలను వేసుకుని వెళ్లేటప్పుడు కల్దుర్కి- సిద్దాపూర్ గ్రామాల మధ్యన గురువారం ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరహారం చెల్లించి ఆదుకోవాలని మృతుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల జె.ఏ.సీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శవాల పంచనామా గది ఎదుట టియుసిఐ, సిఐటియు కార్మిక సంఘల నాయకులు కుటుంబ సభ్యులు మాట్లాడారు. మృతుల కుటుంబాలకు విద్యుత్తు కాంట్రాక్టర్ నష్టపరిహారము చెల్లించాలని, ప్రభుత్వం మృతి చెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, రెండు ఎకరాల పొలము ఇందిరమ్మ ఇల్లు కుటుంబంలో ఒకరికి ఉద్యోగము పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వము తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పంచానామా చేయనివ్వమని భీస్మించుకు కూర్చున్నారు. సమాచారం తెలుసుకున్న బోధన్ తహసిల్దార్ విట్టల్, డి ఎల్ పి ఓ, రూరల్ సీఐ విజయ్ బాబులు ఆందోళన కారులతో మాట్లాడి సముదాయించారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతో వద్దకు వెళ్లి చర్చలు జరపగా మృతుల కుటుంబాలకు బోధన్ పట్టణంలో ప్లాట్లు ఇస్తామని, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పిస్తామని, మృతుడి బాలాజీ కూతురుకు ఉద్యోగం ఇస్తామని, అన్ని విధాలుగా ఆదుకుంటామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు టియు సిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నరేందర్, ఎం సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ బేగం, జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, జంగం గంగాధర్ బోధన్ మండల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహాయ సహకారాలు అందిస్తాం

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం అమలు విషయమై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం, పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందించే తోడ్పాటు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు. సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, యూఎన్ఓ, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడలో చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రేపల్లెవాడ గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫారసు మేరకునాగు బండి వెంకటనారాయణ గారికి.60000 సీఎం రిలీఫ్ అండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకులు. మడిపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీను మడుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవలసిన తక్షణ చర్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో షక్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం అన్నారు. ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది గౌరవంగా తీసుకొని, సమర్ధంగా ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి, రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం, బాధితులకు న్యాయం కలగడం, భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుందని అన్నారు. కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వరెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ఈథర్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు సాహెల్ మోటో, నూర్ ఖాట్టర్ పాల్, చిరాగ్ కాటేగర్, సి.టి.సి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాం, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, ఐ.టి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ తహసిల్దార్ సునీత ఎలిశబెత్ ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమిలో ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి లేకుండా పట్టా భూములలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న వారిపై అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై మరియు ప్రభుత్వానికి చెందిన మున్నేరు పారివాహ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న పట్టా దారులపై చర్యలు తీసుకోవాలని ముదిగొండ, చింతకాని మండల ఎమ్మార్పీఎస్ కమిటి ముదిగొండ తాసిల్దార్ సునీత ఎలిశబెత్ కి వినతి పత్రం అందజేశారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్ లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి 1000 వసూలు చేస్తున్నారు . ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్వియోగం చేస్తున్నరు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జిలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లకి భారం పడుతుంది.. ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని, పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలికపొంగు వెంకటరావు, గూడూరు వీరాస్వామి, వీరభద్రం, చింతకాని మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు, పగిడిపల్లి రవీంద్ర బాబు,జొన్నలగడ్డ పుల్లరావు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయం

**బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థి స్థాయి నుండి ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో సాధించడం అభినందనీయమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, బాలుర వసతి గృహంలో గతంలో విద్యను అభ్యసించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, సంక్షేమ వసతి గృహంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు చిన్నతనంలోనే ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినంద నీయమన్నారు. విద్యార్థులు కళాశాల సమయంలో ఉన్నత ఉద్యోగాలలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులైన సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు జి విలాస్ (టీచర్), సిహెచ్ రాజన్న (కానిస్టేబుల్ ), జి ప్రదీప్ (కానిస్టేబుల్ ), జి వెంకటస్వామి (కానిస్టేబుల్), డి శ్రీకాంత్ (కానిస్టేబుల్), సిహెచ్ శ్రీనివాస్ (కానిస్టేబుల్), డి సుగుణాకర్ (జూనియర్ అసిస్టెంట్), వి వికాస్ (జూనియర్ లైన్మెన్),ఏ సాయి కృష్ణ (జూనియర్ లైన్మెన్) లను సత్కరించారు.వసతి గృహ సంక్షేమ అధికారి జి వెంకటేశం, వసతి గృహ సంక్షేమ అధికారిని సరిత,వసతి గృహ అధికారులు శ్రీనివాస్,రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-09-2025)madkm_times of varha main (13-2).qxd 9/13/2025 7:26 AM Page 4



# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బిజెపికి కంచుకోట**

**రాష్ట్ర నాయకత్వంలో చోటు అనంతరం జిల్లాకు చేరుకున్న రఘునాథ్ వెరబెల్లి**

**ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు**

**పాల్గొన్న బిజెపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బిజెపికి కంచుకోటగా మారిందని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదామని బిజెపి అదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి నేత గోమాసే శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రఘునాథ్ వెరబెల్లి నియామకం అనంతరం జిల్లాకు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా ఆయనను బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గోదావరి నది వంతెన వద్ద బీజేపీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద బిఎంఎస్ నాయకులతో కలిసి సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్ద ఆయనకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికి, బైక్ ర్యాలీతో జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలో మొదటగా హనుమాన్ విగ్రహం వద్ద పూజలు చేసిన అనంతరం ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత లతో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలకు, రఘునాథ్ కు బీజేపీ శ్రేణులు భారీ గజ పూలమాలతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో రఘునాథ్ వెరబెల్లి కి ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, గోమాసే శ్రీనివాస్, జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ గోడేం నగేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రఘునాథ్ ను నియమించడం చాలా అభినందనీయమని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల నియోజక వర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి బిజెపి పార్టీ ఒక రక్షణ కవచంగా ఉందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మన శత్రు దేశం అయిన పాకిస్తాన్ ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టిందన్నారు.ప్రజల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ స్లాబ్ నీ తగ్గించి, ముందుకు వెళ్తుందని తెలిపారు. దేశంలో అలజడులు సృష్టించేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని, దానిని అరికట్టేందుకు బిజెపి తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే రాష్ట్రంలో ఎనిమిది ఎమ్మెల్యేలు, ఎనిమిది ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలుపు సాధించిందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ గుర్తించి, తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి, రాష్ట్రం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు భయపడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు. దళారులతో బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు యూరియా విక్రయించి, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండ, రైతులను మోసం చేస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కాషాయమయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని స్పష్టం చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని, దానిని సాధించేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. 250 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకే ఐటీ పార్క్ పేరుతో కొత్త స్కీమ్ తీసుకువచ్చారని ఆరోపించారు. మంచిర్యాల ప్రాంతం అవినీతికి అడ్డగా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాల్లో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ కార్యకర్తల కృషి వల్లనే తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి లభించిందని తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో జిల్లాలో మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.బీజేపీ పోరాట ఫలితమే మంచిర్యాలలో వందే భారత రైలుకు హాల్టింగ్ ఇవ్వడం జరిగిందని, తానే రైలు హాల్టింగ్ చేయించానని స్థానిక ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు, కొయ్యల ఏమాజీ, ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, పెద్దపల్లి పురుషోత్తం, మున్నా రాజా సిసోడియా, గాజుల ముఖేష్ గౌడ్, జోగుల శ్రీదేవి, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, కోడి రమేష్, పట్టి వెంకట కృష్ణ, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, అందుగుల శ్రీనివాస్, పులగం తిరుపతి, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, ఉదయ శ్రీ, మంత్రి సురేఖ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేసిఐ వారోత్సవాల్లో యోగా శిక్షణ శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జేసిఐ వారోత్సవం 3వ రోజు కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య రక్ష నేచర్ క్యూర్ యోగ ట్రైనర్ డాక్టర్ ఐశ్వర్య ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఇందులో రోజువారీ జీవితంలో యోగా ప్రాముఖ్యతను విశదీకరించారు. డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ యోగా శరీరాన్ని బలపరచడమే కాకుండా, మనసును పదునుగా మార్చి జీవనశైలిలో ఆరోగ్యానికి సమతుల్యతను తీసుకువస్తుందని చెప్పారు. గృహిణి అయినా, ఉద్యోగి అయినా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవితంలో చేసే అత్యంత ముఖ్యమైన పెట్టుబడి. ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత పొందవచ్చు. రోజుకు కనీసం 30 నుంచి 45 నిమిషాలు యోగకు కేటాయించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, సమగ్ర ఆరోగ్యం మెరుగుపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ఇందరు అధ్యక్షుడు గౌతమి పెండోటి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి అండగా ఉంటాం

**నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్ పల్లి



డిచ్ పల్లి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ నారాయణ గురువారం స్వగ్రామైన మిట్టపల్లిలో గుండె పోటుతో కన్నుమూశారు. శుక్రవారం అంత క్రియలు జరుగుతాయన్నా విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శుక్రవారం రోజు సీనియర్ రిపోర్టర్ నారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ రిపోర్టర్ నారాయణ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట డిచ్ పల్లి మండల అధ్యక్షుడు అమృత పూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల సమస్యలు పరిష్కరించాలని సంక్షేమ భవన్ ముందు ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలు, కళాశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పి డి ఎస్ యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న సంక్షేమ భవన్ ముందు ధర్నా నిర్వహించి ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనారిటీ గురుకులాల సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేశారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదులు, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, డిఈయుయుఐడిసి ఏఈ వినయ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు, ఎలర్జీ ఇతర లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని, వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమి ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేజ్-1 లో గల సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ (సి.డీ.ఎస్)ను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సి.డీ.ఎస్ లో రికార్డులలో పొందుపరచిన దానికి అనుగుణంగానే ఔషధ నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఔషధాలను ఎక్కడి నుంచి సమకూరుస్తారు, సి.డీ.ఎస్ ద్వారా వివిధ పీ.హెచ్.సిలకు వాటిని ఎలా చేరవేస్తారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ వచ్చిన వెంటనే తాత్సారం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఔషధాలు పంపించాలని, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలె ప్రమాదం ఉన్నందున అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ గంగాధర్ ను ఆదేశించారు.

## ఎల్లంపల్లి కి పలువురు నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి రంగయ్య పార్టీవ దేహానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్, కన్నెబోయిన సీతారామయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు,మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి అప్పారావు ,సిపిఎం నాయకులు తుళ్లూరి రమేష్, ఆలస్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య, రౌతు అప్పారావు,అంబటి లచ్చయ్య,బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు,సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు,సీనియర్ జర్నలిస్ట్ నన్నకఅప్పారావు,నెల్లూరి రమేష్,సిపిఐ నాయకులు గుడిపూడి మాధవరావు,ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ బోడిపూడి కిరణ్,గ్రామ పెద్దలు జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,ఎల్లంపల్లి సీతారామయ్య, నంద్యాల పుల్లయ్య , తదితరులు నివాళులర్పించారు.

## ఉద్యోగ సంఘాల గుర్తింపు పునరుద్ధరించడం హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన ఉద్యోగాల సంఘాల గుర్తింపును తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించడం హర్షనీయమని టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 8న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 185 తో తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను పునఃస్థాపించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ కౌన్సిల్ వలన ఉద్యోగులు, అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి, ఉద్యోగుల సమస్యలు, క్రమశిక్షణ చర్యలు, విధి విధానాలు, జాబ్ చార్ట్, పని ఒత్తిడి వంటి విషయాలు ప్రభుత్వం దృష్టికి నేరుగా చేరుతాయన్నారు. గత ప్రభుత్వంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లేకపోవడం వలన ఉద్యోగుల కష్టాలు ప్రభుత్వ దృష్టికి నేరుగా చేరలేదని, ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూల నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు జిల్లా టిజిఈజేఏసీ, టిఎన్జీవో పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈవిజయం సాధించడంలో ముఖ్య పాత్ర పోషించిన జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాస్ రావు, ముజీబ్ ల కృషి ప్రశంసనీయమని, వారికి సైతం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా టిజిఈజేఏసీ ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి, జేఏసి కో చైర్మన్లు చక్రపాణి, కృష్ణ, వెంకటేశ్వర్లు, సుభాష్, సుమిత్, సంజీవ్, వేణుగోపాల్, సత్తయ్య, ప్రభాకర్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపు, దుర్గాప్రసాద్, డిప్యూటీ చైర్మన్లు భూముల రామ్మోహన్, సుధాకర్, టీఎన్జీవో యూనియన్ జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, రవి కిరణ్, ప్రభు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, రోశయ్య, ప్రణవనంద్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025
5

# స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి

**యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన వల్ల సమావేశాన్ని బహిష్కరించాం**

**ఏఐటియుసి అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో గుర్తింపు సంఘం గా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గెలిచిన తరువాత గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా )తో, ఒకసారి సింగరేణి సిఎండి తో సమావేశాలు జరిగినప్పటికీ, ఒప్పుకున్న అంశాలపై సైతం ఉత్తర్వులు లు జారీ చేయకుండా, కాలయాపన చేయడంతో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా బహిష్కరించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు తెలిపారు. స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం హైదరాబాద్ లోని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకుని అమలు చేయడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణిలో కార్మికుల స్వంత ఇంటి పథకంపై యాజమాన్యం వేసిన కమిటీ ఇంతవరకు ఒక సమావేశం జరుగలేదని, దీనిపై 2009 వ సంవత్సరంలో స్వంత యింటి పథకంపై యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, దానిని ఆనాడు కార్మికులు ఇష్టం పడలేదని, దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నదని తెలిపారు. అదేవిధంగా మెడికల్ బోర్డు విషయంలో పది సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ ని బూచి గా చూపి, బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు అని, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. సింగరేణికి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ యాజమాన్యం ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ సింగరేణిలో లాభాల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని, ఇది సరైన విధానం కాదని చెప్పడం జరిగిందని, కానీ యాజమాన్యం నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో ఎన్నడూ లేని విదంగా నూతన బదిలీల పాలసీ తెచ్చి, కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని, మార్చమంటే ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని, కానీ అధికారులకు వారికి ఇష్టం వచ్చినట్టు బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో ఈపి ఆపరేటర్ల పదోన్నతుల విషయంలో డి నుండి సి, సి నుంచి బి ఆపరేటర్లకు ఒప్పుకున్నా, ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదని, కాలయాపన చేస్తున్నారన్నారు. సింగరేణిలో డిస్మిస్ కార్మికులకు మరొకసారి అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేత ధోరణిని కొనసాగిస్తున్నారని, వారి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అన్ని క్యాడర్ స్కీం లను పరిష్కరించాలని డిమాండ్ చేయగా, దానిపై సైతం కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించి, అడ్వకేట్ జనరల్ నుండి అభిప్రాయం రావాలని పేర్కొంటూ, పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో 2018 నుండి పెండింగ్లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ 2024 ఉత్తర్వుల ప్రకారం అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలను ఇవ్వాలని కోరగా, పరిష్కారం చేయకుండా నాన్చివేత ధోరణిని అవలంబిస్తూ, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి లో అర్హత కల్గిన ఓవర్ మెన్ లకు పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేయగా , ఖాళీలు లేవని తాత్సారం చేయడం వలన వారి సీనియారిటీ దెబ్బ తింటున్నదని తెలిపారు. సింగరేణి లో మైనింగ్, ట్రేడ్స్ మెన్ ల సూటబుల్ జాబ్ విషయంలో యాజమాన్యం ఒప్పుకొని, చాలా కాలం అయిందని, దీనిపై యాజమాన్యం మొండి వైఖరిని తీవ్రంగా వ్యతిరేకస్తున్నామన్నారు. సింగరేణిలో క్లరికల్ ఖాళీలు భర్తీ చేయడంలో యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. రెండు సంవత్సరాల గడిచినా ఇంతవరకు పరీక్ష పెట్టక పోవడం వలన కొంతమంది కోర్ట్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. సింగరేణి లో ఎన్- వన్ విషయంలో యాజమాన్యానికి నయాపైసా నష్టం లేకున్నా దానిపై నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నేడు జరుగవలసిన స్ట్రక్చర్ సమాసమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, ఇంకా కాలయాపన చేస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి లెవెన్ కమిటీ సభ్యులు, ఏఐటియుసి నాయకులు మిరియాల రంగయ్య, కే సారయ్య, వైవి రావు, కే వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, వంగ వెంకట్, మోటపలుకుల రమేష్ లు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వైకే వర్గానికి ఎడ్ల మల్లయ్య రాజీనామా..



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

నేను గత 30 సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకంగా పార్టీ తొర్రూర్ డివిజన్ కమిటీ సభ్యులుగా, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులుగా కీలక బాధ్యతల్లో ఉండి పని చేస్తున్నాను. నేను ప్రస్తుతం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైకే వర్గంలో పని చేస్తున్నాను. గత కొంతకాలంగా పార్టీ నాయకత్వం, పార్టీ సమావేశాలకు, ప్రజా సంఘాల సమావేశాలకు, పార్టీ కార్యక్రమాలకు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నాయకత్వం ఒక ముటా పద్ధతిలో నా యెడల వ్యవహరిస్తుంది. నేను పార్టీలో పనిచేస్తున్న క్రమంలో నాపై కొన్ని పోలీస్ కేసులు కూడా అయినాయి. అయినా ప్రజల కోసం ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని ఏకైక లక్ష్యం తోటి నేను పార్టీలో పనిచేస్తున్నాను. నాయకత్వం జిల్లాల్లో సరైన సమన్వయం లేకుండా వ్యవహరిస్తూ నాలాంటి సిన్సియర్ సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నటువంటి సందర్భంలో ఇకనుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వైకే వర్గంలో కొనసాగలేను అనే అభిప్రాయానికి వచ్చి పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి ప్రజా సంఘాలకు రాజీనామా చేస్తున్నాను.

# 15,16న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**డిగ్రీ విద్యార్థులకు ఇదే చివరి అవకాశం**

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో బీఏ ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ బాటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బిఎస్సి ఫిజికల్ సైన్స్, మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సిబిసిఎస్ కోర్సులలో డిగ్రీ మొదటి సంవత్సరం అభ్యసించడానికి విద్యార్థులకు చిట్టచివరి అవకాశంగా సెప్టెంబర్ 15, 16న డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ టిసి తోపాటు విద్య ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ తీసుకొని కళాశాలకు హాజరుకావాలని సూచించారు. ఇది విద్యార్థులకు విద్యా సంవత్సరంలో చిట్టచివరి అవకాశంగా ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని సూచించారు.

# ఇంచార్జి మంత్రులు పర్యటనలు కాదు..

**ఇందూరును అభివృద్ధి చేయండి**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంచార్జి మంత్రులు జిల్లా పర్యటనలతోనే సరి పెట్టుకోకుండా ఇందూరును అభివృద్ధి చేసే దిశగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..కామారెడ్డిలో బీసీ సభ పేరుతో మైనార్టీ సభ నిర్వహించడం దురదృష్టకరం అన్నారు. వరద బాధితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం ప్రజల పట్ల మీకు ఉన్న శ్రద్ధ ఏంటో ప్రజలకు అర్థం అయింది వరద బాధితులకు కామారెడ్డిలో 11,500 రూపాయలు పంపిణీ చేశారు కానీ దాని కన్న ఎక్కువ నష్ట పోయిన సిరికొండ, దర్పల్లి, బీంగల్, వాడి, నడ్మి తండా, బీరప్ప తండా, కొండూరు, గడ్కోల్, ఒన్నాజిపేట, పెద్ద వల్గోట్, చిన్న వల్గోట్, సాలూర, నవీపేట్, రెంజల్ గ్రామాల్లో ప్రజలు అన్నీ కోల్పోయారన్నారు. అక్కడ ఎవరైనా బతికి ఉన్నారా లేదా అనే లెక్కలు కూడా ఏమైనా ఉన్నాయా లేదా, ప్రజల బాధలు మీకు అక్కర లేదా, మా రూరల్ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం, మా ఎమ్మెల్యే మాత్రం ఫొటో షూట్లలో మునిగిపోయరన్నారు. అతను డాక్టర్ వృత్తి మర్చిపోయి షూట్ లకు టైం కేటాయించడం సిగ్గు చేటన్నారు. ఇందూరు జిల్లాలో ఎంత నష్టం జరిగిందో ఇక్కడ పర్యటిస్తున్న మంత్రులకు అవగాహన ఉన్నదా? వరద బాధితులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మేము కోరినా జిల్లా యంత్రాంగం స్పందించలేదన్నారు. మా పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా డాక్టర్ లతో మాట్లాడి హెల్త్ క్యాంపులు నిర్వహించామన్నారు. కామారెడ్డిలో సభ కోసం మంత్రి సీతక్క కొన్ని రోజులుగా అక్కడే గడుపుతూ అన్ని ఏర్పాట్లు చేస్తుంది కానీ ప్రజల వద్దకు వెళ్లలేదని దినేష్ ఆరోపించారు. బాధితలకు న్యాయం చేయలేదని ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అన్నారు. బీసీల పేరుతో సభ పెట్టి మైనార్టీ ఓట్లు సాదించడమే వారి లక్ష్యం అన్నారు. జిల్లాలో 6 నియోజకవర్గాలకు మీ కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలు ఇంచార్జిగా లేరా..? బీసీలను మోసం చేసే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బహిర్గతం చేయాలన్నారు.ఇదే కాకుండా, ముదిరాజ్ బిడ్డ అయిన మంత్రి శ్రీధర్ రావు ఈ రోజు జిల్లా పర్యటనకు వస్తున్నారని, అభివృద్ధి కోసం కాదు ముఖ్యమంత్రి మెప్పు కోసం పర్యటన చేస్తున్నారని మాకు స్పష్టంగా అర్థం అయిందన్నారు. మా డిమాండ్ స్పష్టంగా ఉంది మైనార్టీలను మినహాయించి బలహీన వర్గాలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలిని ఆయన డిమాండ్ చేశారు. దీని కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఈ నెల 15న కామారెడ్డిలో జరుగుతున్న సభ బీసీలకు సంబంధం లేదని, అది పూర్తిగా మైనార్టీ సభ, అందువల్ల బలహీన వర్గాలు, బీసీ సంఘాలు ఆ సభకు దూరంగా ఉండాలని, అ సభను బహిష్కరించాలని కోరుతున్నాం అన్నారు.మహేష్ కుమార్ గౌడ్ ను సాకుగా చూపి బీసీలను నిండా ముంచుతున్నారని, కాంగ్రెస్ బీసీల వ్యతిరేకి కాంగ్రెస్ నాయకులు బిజెపి మీద మాట్లాడం మానుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, మాజీ కార్పొరేటర్లు ప్రమోద్, మాస్టర్ శంకర్, మల్లేష్ గుప్తా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓం సింగ్, జిల్లా కార్యదర్శి దాంపల్లి జ్యోతి, జిల్లా మీడియా ఇంచార్జి పుట్ట వీరేందర్ జిల్ల కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, అంబదాస్, నాగరాజ్, హరీష్ రెడ్డి, సందీప్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆదిల్ పేట్‌లో అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమం..




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ఆదిల్ పేట్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి సమస్యలను, ఫిర్యాదులను సేకరించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, అప్పుడే మంచిగా ఉండే, మా గ్రామం నుంచి పోరాటం అంటూ బీఆర్ఎస్ పార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడం జరుగుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి సంపాదించుకున్న అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం ఇవన్నీ తిరిగి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి నుంచి, ప్రతి గ్రామం నుంచి ముందుకు వచ్చే గొంతుల సమావేశం ఇది అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంతో అప్పుడే మంచిగా ఉండే అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, 24 గంటల కరెంటు, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, ఆసరా పెన్షన్ వంటి నాటి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 6 గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వివరించడం తోపాటు ఎన్నికల సమయంలో వారు ఇచ్చి మరచిన హామీలను సైతం ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి వేల్పుల రవి, మాజీ వైస్ ఎంపిపి లౌడం రాజ్ కుమార్, మాజీ గ్రామ సర్పంచ్ సోదరి పున్నం, నాయకులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాజలింగు, సంకె శ్రీనివాస్, ఎండి ఫిరోజ్, పెంచాల మధు, కొట్రంగి తిరుపతి, వేల్పుల సుధాకర్, సతీష్, రాములు, బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం వందే భారత్ రైలు నిలుపుదల

**హర్షం వ్యక్తం చేసిన టీజీఈజేఏసి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సికింద్రాబాద్ - నాగపూర్ మధ్య నడిచే వందే భారత్ రైలును ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రమైన మంచిర్యాల స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వడంతో మంచిర్యాల, చుట్టుపక్కల ప్రజలకు, విద్యార్థులకు, వ్యాపారస్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వందే భారత్ రైలు మంచిర్యాల స్టేషన్లో నిలుపుదలకు కృషిచేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రైల్వే డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులకు టీజీఈజేఏసి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టిజిఈజేఏసీ ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి, జేఏసి కో చైర్మన్లు చక్రపాణి, కృష్ణ, వెంకటేశ్వర్లు, సుభాష్, సుమిత్, సంజీవ్, వేణుగోపాల్, సత్తయ్య, ప్రభాకర్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపు, దుర్గాప్రసాద్, డిప్యూటీ చైర్మన్లు భూముల రామ్మోహన్, సుధాకర్, టీఎన్జీవో యూనియన్ జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శులు సునీత, రవి కిరణ్, ప్రభు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, రోశయ్య, ప్రణవనంద లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య

**మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్**

**విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బొక్కలగుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని,వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025
6

# ఫోటో ట్రేడ్ ఎక్స్ పోను విజయవంతం చేయండి

**కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించిన**

**పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పుసు రామన్న, పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి లు కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఎక్స్ పో కార్యక్రమం వాల్ పోస్టర్లను పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ సృజనాత్మక పూర్తిగా మారిందని, ఇటువంటి ఎక్స్ పో లకు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీ ఫోటోగ్రాఫర్ లకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడంతో మంచి అవకాశాలు పొందగలరని సూచించారు. సంఘం జిల్లా పట్టణ అధ్యక్షుడు అప్పుసు రామన్న, పసుల వెంకటస్వామి లు మాట్లాడుతూ, హైదరాబాద్ లోని ఓం కన్వెన్షన్ హాల్ లో సెప్టెంబర్ 19,20, 21 మూడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల పండుగైన హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని ఫోటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఫోటోగ్రాఫీ రంగం ఇప్పుడు రానున్న టెక్నాలజీ సైతం



ఫోటోగ్రాఫర్లు వాడుకోవాలని, ఎక్స్ పో లో కెమెరాలు, లెన్స్, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టం, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు, స్టూడియో మోడల్స్ ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు, ప్రొఫెషనల్ స్టూడియో పై ఆసక్తిగల యువత ఈ ఎక్స్ పో తప్పక పాల్గొని, ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, జిల్లా కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, పట్టణ కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ, జాడి ముకుందం, ఉపాధ్యక్షులు నక్క పవన్, ఆర్ సుజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్రచార కార్యదర్శి కే హరికృష్ణ, కార్యదర్శి పసుల రవి, జిల్లా మాజీ కోశాధికారి సీపతి రవి, నాయకులు మొగిలి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో బిజెపి మండల పార్టీ సమావేశం...



టైమ్స్ ఆఫ్ వార్త ॥ బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన గురించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన గురించి. స్థానిక సంస్థల గురించి చర్చించడం జరిగింది. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి, సెప్టెంబర్ 17 మన దేశ ప్రధానమంత్రి ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఉదయము బాన్సువాడ అయ్యప్ప మందిర్ లో మోడీ పేరు పైన అర్చన కార్యక్రమం నిర్వహించి. తర్వాత.మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో యువజన సంఘ నాయకులు, యువత, ప్రజలు, నరేంద్ర మోడీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్ పేరిట బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను శుభ్రం చేయాలని నిర్ణయించడం జరిగింది. అధిక సంఖ్యలో బిజెపి అభిమానులునాయకులుకార్యకర్తలు పెద్దఎత్తునపాల్గొన్నారుకోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాఉపాధ్యక్షులులక్ష్మీనారాయణ,బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, శంకర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుడ్ల అనిల్, మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా,బిజెపి నాయకులు కొండను గంగారం, సిద్ది బాలరాజ్, అశ్విన్, విశాల్, పాశం భాస్కర్ రెడ్డి, నాగరాజ్, సాయి రెడ్డి, దత్తు, లక్ష్మణ్, హనుమాన్లు, సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం సబ్జెక్ట్ పైన సమావేశం

**-ఎంఈఓ, రాజగంగారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం సబ్జెక్టు పైన బిక్కనూర్, బీబీపేట్, దోమకొండ మండలాలకు సంబంధించి కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద మల్లారెడ్డి బాలుర నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో మూడు మండలాలలో పనిచేస్తున్నటువంటి జీవశాస్త్రం ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది.వీరు విద్యాభివృద్ధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా జరుగుతున్నటువంటి మెలకవలు నేర్చుకోవడానికి గాను నేడు రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి , పలు సూచనలు ఇవ్వడం జరిగింది.



విద్యార్థులకు తరగతి గదిలో విద్యాబోధనతో పాటు సమాజంలోని జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాభివృద్ధిని మెరుగుపరిచే విధానాన్ని తెలియపరచడం జరిగింది. ఇట్టి ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ స్రవంతి , పలు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,సిఆర్ పి ఈశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ సిబ్బందికి యూనిఫార్మ్ బహూకరణ చేసిన కిలారి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల కేంద్రంలోని మాజీ నీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహనరావు మండల కేంద్రంలోని పంచాయతీ సిబ్బందికి యుని ఫార్మ్ బహూకరించి మాట్లాడారు. గ్రామాలలో పంచాయతీ సిబ్బంది చాలా కీలకంగా ఉంటారు. అని,విధుల్లో పారిశుధ్యం ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటారు అని ప్రజలు కూడా వర్ష కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని,వ్యాధుల పట్ల ప్రజ లలను చైతన్య పరుస్తూ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు.. ఎదురుచూపేనా...?

- **పోలీస్ సిబ్బంది డ్యూటీ చేస్తున్న..**
  **రైతులకు దొరకని బస్తాలు**
- **సహకార సొసైటీ సిబ్బంది**
  **వికృత పోకడతో.. రైతులు గగ్గోలు...**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి(పోతరాజువెంకన్న)

గడిచిన 10 రోజులుగా రైతులు తమ వరి పొలాల్లో యూరియా వేసుకోవడానికి ఒక ప్రక్క సొసైటీలు, మరొక ప్రక్క ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల్లో కొనుక్కోవడానికి బారులు తీరినప్పటికీ ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో, రైతులకు అందుబాటులోకి రాకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని సహకార సొసైటీ కేంద్రంలో ప్రతిరోజు రైతులు బారులు తీరి, గంటల తరబడి నిలబడి, వారి యొక్క ఆధార్ పాస్ పుస్తకాలను పెట్టి, రెండు రోజులు గడిచిపోగా, పాపం పోలీస్ సిబ్బంది కూడా డ్యూటీ చేస్తూ, ఒక్కొక్క రైతుకు ఒక్కొక్కటిస్తున్న తరుణంలో శుక్రవారం ఓ పలుకుబడి గల వ్యక్తి నలుగురు పేర్ల మీద, సుమారు పది బస్తాలు తీసుకొని, ఆటోలో వేశారు. ఇది గమనించిన స్థానిక రైతులు కోపోద్రిక్తులై పోలీసులపై తిరగబడి , ఆటోలో ఉన్న యూరియా బస్తాలను బయటకి లాగేశారు. అందులో కొన్ని బస్తాలు కూడా రైతులు ఎత్తుకొని వెళ్ళినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనితో రైతులు కోపోద్రిక్తులై నిరసన వ్యక్తం చేశారు. స్థానిక వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు, ఒక్కొక్క రైతుకు పాసుబుక్కు ఆధార్ కార్డు ఉంటే, ఒక్కటి మాత్రమే ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ, సొసైటీ సిబ్బంది తుంగలో తొక్కి, యూరియా బస్తాలు పక్క దారిన పట్టిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ



జరిపి, ప్రతి రైతుకు ఒక్కొక్క యూరియా బస్తా, చేరే విధంగా కృషి చేయాలని స్థానిక రైతులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కోరుతున్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న ఏఎన్ఎం హేమలత



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సీజన్ వ్యాధుల పట్ల,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద మల్లారెడ్డి ఏఎన్ఎం,హేమలత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఫీవర్ సర్వే, మరియు గ్రామంలో ఫ్రైడే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి రోగులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. కుళాయిలలో నీటిని నిల్వ ఉంచుకోవద్దని సూచించారు. వ్యాధుల నివారణ కోసం ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించిన యునిసెఫ్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో గల బాలుర ఉన్నత పాఠశాలను యూనిసెఫ్ మరియు విజ్ఞాన్ ఆశ్రమ్,బృందం రాష్ట్ర వ్యాప్తంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీ ఎల్)ల పనితీరు, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల వినియోగంపై కేస్ స్టడీ చేయడానికి రెండు రోజుల పాటు పాఠశాల,ఎ టి ఎల్, నుంచి సమాచారాన్ని దీనిలో భాగంగా 20 మంది విద్యార్థులకు, మోటార్, టీచర్, రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధరాంరెడ్డి, పస్నావళి /ఇంటరాక్టివ్, సెషన్స్ తో సమాచారాన్ని సేకరించి క్రోడీకరించారు.బిక్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ పనితీరు, వివిధ సైన్స్ కార్యక్రమాలు. ఎంటర్ప్రెన్యూర్ షిప్,సైన్స్ ఫెయిర్స్ సెమినార్,ఏటీ ఎల,మారథాన్ లలో జాతీయస్థాయి రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులను యునిసెఫ్ బృందం ప్రశంసించారు. యునిసెఫ్ కన్సల్టెంట్ ఉదయ, మరియు , కేస్ స్టడీ బృందం ధవన్,సుష్మిత విజ్ఞాన్ ఆశ్రమ్ ప్రతినిధి పవన్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనాథ్ ,జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి , ఏటీ ఎల్, ఇంచార్జ్ టీచర్ తమ్మల రాజు, సైన్స్ ఉపాధ్యాయులు సరిత తదితరులుపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బలోపేతం కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

**ఎలమంచిలి శ్రీనివాస్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ



బాన్స్వాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు అన్నారు . ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ నెరవేర్చిన తరువాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఎలమంచిలి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ నెరవేర్చిన తరువాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు తమ చిత్తశుద్ధి నిరూపించు కోవాలని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ తూతూ మంత్రంగా కేంద్రానికి బిల్లు పంపి చేతులు దులిపేసుకున్నారని మండి పడ్డారు .ప్రభుత్వం కేవలం జీఓ ఇస్తే చట్టబద్దత ఎలా వస్తుందని అన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు అంగీకారం కాదని,42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థలఎన్నికలకు వెళ్ళాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే నామినేటెడ్ పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వలేదని ఎలమంచిలి శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మళ్లీ మోసం చేసేందుకు, రిజర్వేషన్లకో సంజీ ఓ అంటున్నారని ఆరోపణలు చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాలను కాదని జీఓ ఇస్తే సరిపోతుంద ? అని అన్నారు. పైసల్లేని శాఖలు, ప్రాధాన్యత లేని పోస్టులు ఇచ్చి బీసీలు అవమాన పరచడం తప్ప కాంగ్రెస్ చేసిందేమి లేదని అన్నారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని, ఆ ఎన్నికలే అన్నీ తెలుస్తాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు.కెసిఆర్ ను నమ్మించి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి పోచారం శ్రీనివాస్ రెడ్డి పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడంపై ఎలమంచిలి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ఆయనపై ధ్వజమెత్తారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారారని ఆయన అన్నారు. కేసీఆర్ ఎప్పుడూ లక్ష్మీ పుత్రుడనీ పోచారంను సంబోధిస్తూ పార్టీలో అధిక ప్రాధాన్యతను కేసీఆర్ ఇచ్చారన్నారు. ముందు వరుసలోనే కేసీఆర్ పక్కనే కూర్చుండ బెట్టుకునే వారన్నారు. పార్టీ కేడర్‌కు ఆదర్శంగా చూపేవారని, వ్యవసాయ మంత్రిగా, శాసన సభాపతిగా సమున్నతస్థానంకల్పించారన్నారుబాన్సువాడ అభివృద్ధికి అడిగినన్ని నిధులి చ్చారని, రోడ్లకు, చెక్డాంలకు, ప్రాజెక్టు లకు,డబుల్ బెడ్రూం ఇళ్లకు, ఇతర అభివృద్ధి పనులకు కాదన కుండా అధిక నిధులిచ్చారన్నారు. సీఎం డెవలప్మెంట్ నిధుల నుండి అత్యధికంగా తీసుకున్నది పోచారం అన్నారు. హౌసింగ్ మినిస్టర్ కూడా ఇవ్వలేనన్నిధులు బాన్సువాడకు అడిగినన్ని డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారని, ఇదంతా కేవలం కేసీఆర్ ఇచ్చిన ప్రాధాన్యత వల్లే కదా..! అని ప్రశ్నించారు. ప్రాణం పోయే వరకు కేసీఆర్ వెంటే ఉంటానని చెప్పి పార్టీ మారడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం, పదవులు లేకుంటే బ్రతకలేమా.. ఈ వయస్సులో పార్టీ మారడం భావ్యమా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో పోచారం చేరడం అత్యంత దుర్మార్గం, దురదృష్టం ఇంకోటి ఉండదని అన్నారు. బాన్సువాడ ప్రజలే దీనిపై ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. బాన్స్వాడకు ఉప ఎన్నికలే గనుక వస్తే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ప్రజలే పోచారం శ్రీనివాస్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మండలంలోని పోచమ్మ కాలనీలో వ్యభిచార గృహంపై పోలీసులు మెరుపు దాడి చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో ఎస్సై రాఘవేంద్ర సిబ్బందితో కలిసి దాడి చేసి, వారి వద్ద నుంచి మూడు మొబైల్ ఫోన్లు, 500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడి స్థానికంగా కలకాలం సృష్టించింది.

## వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సు వాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారి అనిల్, ఎంపీడీవో మహ బూబ్ పరిశీలించారు. అనంతరం డ్రై డే ఫ్రైడే కార్య క్రమంలో పాల్గొన్నారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయన్నారు. అందుకని ఇంటి పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షపు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఖాళీ చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025
7

# కూకట్ పల్లి లో రెండవ జోయాలు క్కాస్ షోరూమ్ ప్రారంభం..

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి



కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎఎస్ రాజు నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెండవ జోయాలుక్కాస్ జ్యువెలరీ షోరూమ్ ను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, సంస్థ నిర్వాహకులతో కలిసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండియాలో 107వ షోరూమ్‌ను నేడు ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం 11 దేశాల్లో 117 జోయాలుక్కాస్ షోరూమ్స్ ఉన్నాయని చెప్పారు. ప్రారంభోత్సవ ఆఫర్‌లో భాగంగా గోల్డ్, డైమండ్ ఆభరణాలపై 50 శాతం మేకింగ్ చార్జీలు డిస్కౌంట్ తో పాటు, ప్రతి కొనుగోలుదారుకు ప్రత్యేక బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తమ షోరూమ్‌ను సందర్శించి నూతన డిజైన్లను ఆస్వాదించమని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో ఫిర్యాదులు అధికారులకు పట్టవా



### ప్రజావాణి ఫిర్యాదు పైన చర్యలు ఏవి?

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో ఎల్లమ్మ గుడి వద్ద గల కౌసల్య ఎన్ క్లేవ్ వెంచర్లో 20% భూమి



గ్రామ పంచాయతీకి చెందిన భూమిని కబ్జా చేసి సొంతంగా షెడ్డు వేసుకొని సొంత పనులకు వాడుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మండల అధికారులు పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఇట్టి ఫిర్యాదు పైన చర్యలు తీసుకోక పోతే హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించే ప్రజావాణి కెళ్ళి పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆ వెంచర్లో నిర్మించినటువంటి షెడ్డును మరియు ఫెన్సింగ్ ని తొలగించాలని ఆర్టిఏ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వారి అనుమతి లేకుండా షెడ్డు నిర్మాణం చేసి గ్రామపంచాయతీ కి చెందిన స్థలాన్ని సొంతానికి వాడుకోవడం ఎంతవరకు సబమని దీనిపైన పంచాయతీ కార్యదర్శి మండలాధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని పత్రికాముఖంగా అడగడం జరిగింది.

# తిరుమలగిరి కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

### లారీ-ట్రాక్టర్ ఢీ తెలంగాణ తల్లి, పూలే విగ్రహాలు ధ్వంసం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రధాన కేంద్రంలో శనివారం ఉదయం పెద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జనగాం వైపు నుంచి బొగ్గు లారీ వేగంగా వస్తుండగా, మోత్కూరు రోడ్డు నుంచి వస్తున్న ట్రాక్టర్–డోజర్‌ను ఢీకొట్టింది. ఢీ తీవ్రతతో చౌరస్తా పరిసరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఐమాక్స్ లైటింగ్ స్తంభం కూలిపోయింది. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేశారు. వాహనాలను పక్కకు తరలించి రాకపోకలు సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి, సంబంధిత వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో మున్సిపాలిటీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రహదారి భద్రతా చర్యలు పెంచాలని కోరారు.

# పట్టపగలే దొంగతనం

### 40 లక్షల రూపాయలు అపహరించిన దుండగులు

### పథకం ప్రకారమే దొంగతనం

శంకర్ పల్లి:

హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రాకేష్ అగర్వాల్‌కు చెందిన 40 లక్షల రూపాయలు శుక్రవారం మధ్యాహ్నం దుండగులు దోపిడీకి గురయ్యాయని శంకర్పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వ్యాపార లావాదేవీల కోసం వికారాబాద్ వెళ్ళిన సాయిబాబా, మణి అనే ఉద్యోగులు మధ్యాహ్నం 12:30 నుండి 1 గంట మధ్య డబ్బులు తీసుకుని కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో ముందుగా ప్లాన్ చేసిన దుండగులు షిఫ్ట్ డిజైర్ కారులో వెంబడించి బాధితుల వాహనాన్ని అడ్డగట్టారు. మాస్కులు ధరించిన ముగ్గురు నేరస్థులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబాపై రాయితో దాడి చేశారు. డ్రైవర్‌ను కూడా గాయపరచి, 40 లక్షల రూపాయలున్న బ్యాగ్‌ను దోచుకున్నారు. తరువాత పారిపోతున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల వాహనం అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొని బోల్తా పడింది. వెంటనే నేరస్థులు వాహనాన్ని అక్కడే వదిలి డబ్బులతో పరారయ్యారు. శబ్దం విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు.



రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. వాహనంలో దుండగులకు చెందిన కొన్ని వస్తువులు, కొంత నగదు లభించగా వాటిని సీజ్ చేశారు. సిసిఎస్, %టూ% బృందాలతో కలిసి నేరస్థుల కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని శంకర్‌పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిందితులు వికారాబాద్ నుంచే బాధితులను వెంబడించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు.

# ప్రాథమిక పాఠశాలల సిబ్బందికి వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం. 2 వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనా కుమారి,సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025-2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లిలో నూతన మదరసాను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని షేర్ గల్లి నేమ్ బోర్డ్, నూతన మదరసాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్ పల్లి డివిజన్లోని గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇందులో భాగంగానే హస్మత్ పేట చెరువు అభివృద్ధి, ఈ ప్రాంతం వర్షాలు వచ్చినప్పుడు మునగకుండా కల్వర్టు నిర్మాణం ..రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు రాబోయే రోజుల్లో పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్.. సీనియర్ నాయకులు మక్కాల నర్సింగరావు.. ఇజాజ్.. జంగయ్య, హరినాథ్, పోచయ్య, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బంగారు సాయిలు సన్మాన సభను విజయవంతం చేద్దాం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిజామాబాద్ లో న్యూ అంబేద్కర్ భవన్లో జరిగే అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బంగారు సాయిలు కి సన్మాన అభినందన సభకు ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి. వెంకటయ్య నిజాంబాద్ నగర కమిషనర్ సాయి చైతన్య విచ్చేయుచున్న సభను బాన్సువాడ డివిజన్ నుంచి అంబేద్కర్ సంఘం నాయకులు తరలివెల్లి విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు,కోరారు. శనివారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండలం అంబేద్కర్ సంఘం నాయకులు వాగ్మారే మారుతీ ఆర్టీసీ,డాక్టర్ బేగరి సాయిలు, మన్నె సురేష్, పాల్గొన్నారు.

# తాడ్కోల్ సబ్ సెంటర్‌ను సందర్శించిన ఎంపీడీవో బి ఆనంద్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ కేంద్రాన్ని శుక్రవారం నాడు బాన్సువాడ ఎంపీడీవో బి ఆనంద్ కుమార్సందర్శించారు.రికార్డులను పరిశీలించారు. సబ్ సెంటర్ చుట్టుపక్కల ప్రాంతాన్ని పరిశీలన చేశారు. సబ్ సెంటర్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమగు ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఆయన వెంట ఎం.పీ. ఓ. సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రశాంతి, హెల్త్ అసిస్టెంట్ రామచంద్రావు కుల్కర్ణి, కల్పన కులకర్ణి, జ్యోతి, తో పాటు ఆశ వర్కర్లు కవిత, విమల, తదితరులు, పాల్గొన్నారు.

# 13వ వార్డు లోని డ్రైనేజీలో నిండుకున్న చెత్తాచెదారం తొలగింపు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ 13 వ వార్డు లో వర్షం కారణంగా వెంకటేశ్వర థియేటర్ పక్క నుంచి అంగడి బజార్ కి వెళ్ళే దారిలో మురికినీరు రహదారి పై ప్రవహించి కాలనీ వాసులు, అంగడి బజార్ కి వెళ్ళే ప్రజలు ఇబ్బంది ఏర్పడుతుంది అని సోషల్ మీడియాలో న్యూస్ రావడం తో వెంటనే స్పందించి పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజు ఆదేశానుసారం యువ నాయకుడు మొహమ్మద్ గౌస్ మున్సిపల్ సిబ్బంది తో కలసి పరిశీలించారు. ఈ మురికి కాలువ ద్వారా బయటకు వస్తున్న నీరు ను రోడ్డుపై పారకుండా చర్యలు తీసుకుంటూ, మురికి కాలువ నుంచి కట్టెలు, ప్లాస్టిక్, ఇతర చెత్త పదార్థాలు తీసి కాల్వను శుభ్రం చేయించారు. మున్సిపల్ సిబ్బంది సతీష్ , హన్మాండ్లు ఇతరులున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనాయకుడు మొహమ్మద్ గౌస్ కాలనీ వాసులు ఇంటి దగ్గర చెత్త పదార్థాలు బహిరంగ కాకుండా మున్సిపల్ చెత్త బండి లో వేసి కాలనీ శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని ఆకాక్షించారు.



# స్వచ్ఛ హరిత విద్యాలయం రేటింగ్ పైన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

స్వచ్ఛత హరిత విద్యాలయం రైటింగ్ పైన బిక్కనూర్,మండల ప్రభుత్వ ప్రైవేటు, ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల, జూనియర్ కళాశాల, కేజీబీవీ, ఎంజేపీ, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం బాలుర ఉన్నత పాఠశాలలో బిక్కనూర్ నందు నిర్వహించారు. యుడిఐఎస్ సి, కోడ్ ఉన్న ప్రతి విద్యా సంస్థ ఆన్లైన్ లో తమ విద్యాసంస్థ యొక్క వివరాలు వాటర్, హైజీన్ శానిటేషన్ అంశాల పైన వివరాలు మరియు ఫోటోలు అప్లోడ్ చేయాలని శిక్షణలో వివరించారు. ఈనెల 30లోగా ఆన్లైన్ లో తమ పాఠశాల వివరాలు పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో బిక్కనూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి, శ్రీనాథ్, రిసోర్స్ పర్సన్ సురేందర్ మండలంలోని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# 50 లక్షల వ్యయంతో సర్వీస్ రోడ్డుకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని ఏఎస్ రాజు నగర్ కమాన్ వద్ద రూ.50 లక్షల వ్యయంతో సౌతిండియా షాపింగ్ మాల్ నుండి వివేకానందనగర్ కాలనీ మెయిన్ రోడ్ వరకు నిర్మించబడనున్న సర్వీస్ రోడ్డుకు స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం దృష్ట్యా రహదారి పనులను నాణ్యతతో పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు .

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
13-09-2025


# కమ్యూనిస్టు యోధుడు సురవరం.. నేటి తరానికి ఆదర్శం



**టైమ్స్ ఆఫ్ వార్త-యాదాద్రి జిల్లా ప్రతినిధి**

సురవరం సుధాకర్ రెడ్డి పూర్వం భాషా ప్రయత్నం ఏర్పాటుకు మద్దతు తెలిపిన్నప్పటికీ, ప్రత్యేక ప్యాకేజీతో తెలంగాణ వెనుక బాటుతనాన్ని రూపుమాపబడుతుందని సుర వరం సుధాకర్ రెడ్డి భావించినప్పటికీ అనంతరం ప్రత్యేక రాష్ట్రంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని గట్టిగా వాదించిన కమ్యూనిస్టు యోధులు, తెలంగాణ బిడ్డ సురవరం అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సోమవారం సుధాకర్ రెడ్డి సమస్మరణ సభ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సంస్మరణ సభకు కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో సిపిఎం సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ, బిఆర్ఎస్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ కమ్యూనిస్టు ఉద్యమాల వీరయోధుడు, ప్రజా పోరాటాల ప్రతీక సురవరం సుధాకర్ రెడ్డి జీవితం నేటి తరానికి మార్గ దర్శకమన్నారు. పాత్రికే యుడిగా, సామాజిక కార్యకర్తగా, రెండు సార్లు పార్లమెంటు సభ్యుడిగా, 25 ఏళ్ల పాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సురవరం పోరాడిన తీరు ఆదర్శప్రాయమన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జాతీయ ఉపాధి హామీ పథకానికి పునాదులు వేసిన ఆయన నిజమైన ప్రజా నాయకుడని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మాట్లాడు తూ మోడీ, అమిత్ షాలు కగార్ ఆపరేషన్ పేరిట కమ్యూని స్టులను అంతం చేయలేరు. ఎర్రజెండా విలువలు ఎప్పటికీ మాయమవ్వవు అని హెచ్చరించారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మంత్రిత్వం వదులు కొని పేదల కోసం ఉపాధి హామీ చట్టాన్ని సాధించిన సురవరం నిజమైన ప్రజా మిత్రుడన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ప్రజల కోసమే జీవించి, మరణానంతరం శరీరాన్ని వైద్య పరిశోధన లకు దానం చేసిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజా ఉద్యమాల్లో చిరస్మరణీయుడిగా నిలిచే నాయకుడు సురవరం అని అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్ మాట్లాడుతూ ఆకలి, దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా నిలు స్తుంది. సురవరం జీవితం అందరికీ ఆదర్శం అని వ్యాఖ్యానించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించేందుకు పోరాడిన, సమాచార హక్కు చట్టానికి పునాది వేసిన నాయకుడు సురవరం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్దన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగొని గాలయ్య, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, సిపిఐ సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, రేగు సిద్దయ్య, కట్కూరి రాంగోపాల్ రెడ్డి, పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, గనబోయిన వెంకటేష్, చింతల మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సిబ్బందిపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి

## తాడ్లపేట అటవీ రేంజ్ అధికారి వి సుష్మ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**







జిల్లాలో తాడ్లపేట అటవీ రేంజ్ పరిధిలో అటవీ సిబ్బందిపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి జరిగిందని తాడ్లపేట అటవీ రేంజ్ అధికారి వి సుష్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లింగా పూర్ బీట్, తాడ్లపేట రేంజ్ లో దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ ప్రాంతాల ఆక్రమణదారులు ప్రణాళికబద్ధంగా అటవీ సిబ్బందిపై దాడి చేసి, గాయపరిచారని తెలిపారు. విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్వో) బాలకృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్బిఓ) పరమేశ్వర్, బేస్ క్యాంప్ వాచర్ రాజేందర్ లపై కొడవళ్లు, గొడ్డళ్లు, కర్రలతో దాడి చేసి, కారం పొడిని అటవీ సిబ్బంది కళ్ళపై బలవంతంగా రుద్దారని తెలిపారు. సిబ్బందిపై దాడి చేసే సమయంలో గుంపుగా వెంబడించారని, స్పష్టంగా ముందస్తు ప్రణాళికతో హింసాత్మక చర్యకు పాల్పడి, సిబ్బందికి గాయాలు చేశారన్నారు. ఈ ఘటనలో నిందితుడిపై దండేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.





# శంకర్‌పల్లిలో ఫస్ట్ లెర్న్ అకాడమీ ట్యూషన్ సెంటర్



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి**

హైదరాబాద్‌లోనే అతి పెద్ద ఆఫ్‌లైన్ ట్యూషన్ సెంటర్‌గా పేరుపొందిన లిలిఫస్ట్ లెర్న్ అకాడమీలిలి ఇప్పుడు శంకర్‌పల్లి పట్టణంలో ప్రారంభమైంది. ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు ఇక్కడ ట్యూషన్ క్లాసులు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేకత ఏమిటంటే 1:6 రేషియోలి విధానం అంటే ఆరుగురు విద్యార్థులకు ఒకరే టీచర్. దీంతో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రోజూ పిల్లల చదువుపై తల్లిదండ్రులకు యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించనున్నారు. ఉత్తమ ప్రతిభ కలిగిన ట్యూటర్లు బోధించే ఈ అకాడమీపై తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఇతర ట్యూషన్ సెంటర్లతో పోలిస్తే పిల్లలు మరింత క్రమశిక్షణగా, శ్రద్ధగా చదువుకునే వాతావరణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శంకర్‌పల్లి-సంగారెడ్డి రోడ్డులోని కెనరా బ్యాంక్ పక్కనే ఈ అకాడమీని ఏర్పాటు చేశారు. అడ్మిషన్లకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 7013726758 నంబర్‌ను సంప్రదించవచ్చని యాజమాన్యం వెల్లడించింది.

# పేదలకు అన్నదానం ఓ గొప్ప వరం

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



పేదలకు అన్నదానం చేయడం గొప్ప వరం లాంటిదని మైనారిటీ నాయకులు జిల్లా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ ఫరిద్, మైనారిటీ నాయకులు ముహమ్మద్ వాహేద్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మీన్జన్బి అహ్లే సున్నత్ మస్జిద్ ప్రాంగణంలో పేద, నిరుపేదలకు అన్నదానం చేశారు. ప్రవక్త మహనీయులు ముహమ్మద్ అనాథులకు, అనార్థులకు , ఆకలిగొన్న వారికి తిండి పెట్టడం ఉత్తమమైన మార్గం అని చాటి చెప్పారని వారు తెలిపారు. ప్రవక్త పుట్టిన నెల కావడంతో సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులున్నారు.

# మేడిపల్లి సంపత్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవల మరణించగా, వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం రామన్నపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో శుక్రవారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, పట్టణానికి పలువురు బీఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ నేత మేడిపల్లి మల్లేష్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, సంపత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, పట్టణ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్, నాయకులు బండారు సూరిబాబు, కొంగుల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్ బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, పుష్పాల ఓదెలు, నూతి తిరుపతి, బానేష్, అనిల్, సాగర్, మల్లేష్ లు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

**టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట**



వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చొప్పరి సోమయ్య పాల్గొని, మాట్లాడుతూ...శుక్రవారం ప్రధానోపాధ్యాయులు మహేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు 75 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. క్లబ్ అధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ...భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమవుతుంది. కావున విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు, సామాజిక సేవా సంస్థలు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. క్లబ్ సభ్యులు లయన్ చొప్పరి సోమయ్య, లయన్ యాదవ్ రెడ్డి, లయన్ రాజిరెడ్డి ల సౌజన్యంతో రూ.30వేల రూపాయలతో విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వైద్యం రాజగోపాల్, లయన్ యాదవరెడ్డి, ఉపాధ్యాయులు సదానందం, సంపత్ కుమార్, వినోద్ కుమార్, బి.ప్రభ, సోమయ్య, నరేందర్, బాబు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు మందు స్ప్రే చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా నాగులవంచ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దే.చిరంజీవి ఆద్వర్యంలో గ్రామంలో గల సైడ్ కాలువలలో దోమల మందు స్ప్రే (పిచికారి) చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు రంగయ్య మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

నాగులవంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు యల్లంపల్లి రంగయ్య (78) మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం ,మండల కాంగ్రెస్ నాయకుడు ఆలస్యం బసవయ్య రంగయ్యపార్థివదేహాన్ని సందర్శించినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సినియర్ పార్టీ నాయకులు ఎల్లంపల్లి అనంతరామయ్య , ఎల్లంపల్లి అప్పరావు , నెల్లూరి రమేశ్,అంబాల వెంకన్న, వెచ్చ మంగపతిరావు ,ముత్తినేని వెంకటేశ్వరాలు, ఏసు గోపయ్య ,ఆలస్యం శ్రీను ,మండెపూడి మదన్ , ఎల్లంపల్లి శ్రీను ,గురిజాల జయ ,ఆలస్యం శంకర్,మంకెన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమృత మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన దివంగత భవనందమ్(క్రాంతి ఉన్నత పాఠశాల) తల్లి అయిన అమృత మల్లమ్మ శుక్రవారం అకాల మరణం చెందారు. పట్టణంలోని వారి నివాసంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మల్లమ్మ పార్థివదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆమె మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే ఓదెలు తోపాటు పట్టణానికి చెందిన ప్రముఖులు సొత్కు సుదర్శన్, నరసయ్య, పోలు శ్రీనివాస్, జె రవీందర్, బత్తుల శ్రీనివాస్, బండారి సూరిబాబు, ఎండి అబ్బాస్, కొంగల తిరుపతిరెడ్డి, భూపెల్లి కనకయ్య, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, దండవేని ఐల్లయ్య, సీపెల్లి సాగర్, డాక్టర్ నరసయ్య లు కలరు.

# 15న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ప్రారంభం

## మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 15న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15న ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
13-09-2025


## సామ్రాజ్యవాదం.. మతోన్మాదం వ్యతిరేక పోరాటమే

# సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు**

**కల్లూరి మల్లేశం**



టైమ్స్ అఫ్ వార్త – యాదాద్రి ప్రతినిధి
అమెరికా సామ్రాజ్యవాద ధోరణి ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తోందని, దానికి వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో 'సామ్రాజ్యవాదం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అమెరికా తన ఆయుధాలను విక్రయించుకోవడమే లక్ష్యంగా దేశాల మధ్య యుద్ధాలను ప్రేరేపిస్తోందని ఆయన విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలను ఆర్థికంగా దెబ్బతీయడానికి భారీ టారిఫ్‌లు విధిస్తోందని, భారత్‌పైనా 50% టారిఫ్‌తో 2.6 లక్షల కోట్ల భారం పడిందని వివరించారు. మోడీ ప్రభుత్వం 11 ఏళ్లుగా అమెరికా సామ్రాజ్యవాద ధోరణికి తలొగ్గిందని, విదేశాంగ విధానం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. భారత్ – పాక్ మధ్య యుద్ధ సందర్భంలో అమెరికా తలదూర్చి సయోధ్య చూపినట్టు చెప్పుకుంటూనే, పాకిస్తాన్‌కు ఆయుధాలు, ఆర్థిక సాయం అందించడం అమెరికా అసలు ముఖం అని వ్యాఖ్యానించారు. "సామ్రాజ్యవాదం, మతోన్మాదం వ్యతిరేక పోరాటమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి" అని మల్లేశం స్పష్టం చేశారు. సభ ప్రారంభంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు మోరీగాడి రమేష్, జూకంటి పౌలు, వడ్డే మాను బాలరాజు, ఘనగాని మల్లేశం, పిక్క గణేష్, చౌడబోయిన యాదగిరి, మోరీగాడి చంద్రశేఖర్, గ్యార భాస్కర్, అంజయ్య, యాసారపు ప్రసాద్, పారుపల్లి సత్తయ్య, గొడుగు దాసు, ఎండి ఖలీల్, ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంలో కంగనాకు చుక్కెదురు

**పరువు నష్టం పిటిషన్ వెనక్కు**

న్యూఢిల్లీ : తనపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం దావాను కొట్టివేయాలని కోరుతూ నటి, బిజెపి ఎంపి కంగనా రనౌత్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం వెనక్కి తీసుకున్నారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించడంతో పాటు– ట్రయల్ కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించిన తర్వాత ఆమె తరపున న్యాయవాది ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. 2020–21లో కేంద్రం అమలు చేసిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన నిరసనలకు సంబంధించి ఆమె చేసిన రీటీ–÷–వట్‌పై పరువునష్టం కేసు దాఖలైన సంగతి తెలిసిందే. గతంలో పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు ఆమె పిటిషన్‌ను తోసిపుచ్చడంతో ఆమె సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసు విచారణకు వచ్చిన సమయంలో జస్టిస్ మెహతా కంగనా వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీ వ్యాఖ్యల సంగతేంటి. ఇది రీటీ–÷–వట్ మాత్రమే కాదని, సొంత వ్యాఖ్యలతో పాటు– కొంత మసాలాను కూడా జోడించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలపై వివరణను ఆమె తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు సమర్పించారు. ఈ వివరణను ట్రయల్ కోర్టుకి సమర్పించాలని జస్టిస్ మెహతా ఆదేశించారు. ?2022–21 వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలంటూ జరిగిన రైతుల నిరసనల సమయంలో మహిళా రైతుపై పోస్ట్‌కు కంగనారనౌత్ అనుచిత వ్యాఖ్యను జోడించి రీట్వీట్ చేశారు. రీట్వీట్‌పై మహీందర్ కౌర్ పంజాబ్‌లోని భటిండా కోర్టులో ఫిర్యాదు చేశారు.

## భారత్ పర్యాటక బస్సుపై దుండగుల దాడి

ఖాట్మండ్ : రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా నేపాల్ యువత చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసింది. ఈ అల్లర్ల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలితో పాటు– చాలా మంది మంత్రలు తమ పదవులకు రాజీనామా చేశారు. మరోవైపు, అల్లర్లలో చాలా మంది లూటీలకు తెగబడ్డారు. ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ అల్లర్లలో ఇప్పటి వరకు 51 మంది మరణించారు. మరణించిన వారిలో ఒక భారతీయురాలు కూడా ఉంది. ఇదిలా ఉంటే, ఖాట్మాండ్ లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించి తిరిగి వస్తున్న భారతీయ యాత్రికుల బృందంపై గురువారం దాడి జరిగింది. ఉత్తర్ ప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి బస్సు భారతదేశానికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. దుండగులు బస్సుపై రాళ్లు విసిరి, అద్దాలను ధ్వంసం చేశారు.

## నూతన ఆర్ఐగా షక్ వహీదా సుల్తానా బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



బోనకల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతన రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా షేక్. వహీదా సుల్తానా గిరిధర్–1 శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. షేక్. వహీదా సుల్తానా ముదిగొండ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై బోనకల్ మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండల పరిధిలోని రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు.

## రైతుల అవసరం మేరకే యూరియా వాడాలి

**వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండలంలో యూరియా కొరతలేదని, రైతులకు సరిపడా నిల్వలు ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్‌కుమార్ స్పష్టం చేశారు. పెద్దబీరవల్లి సహకార సంఘం గోదాములో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కేంద్రాన్ని స్థానిక ఎస్సై పొదిలి వెంకన్నతో కలిసి పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా జరుగుతోందని తెలిపారు. వరిసాగు అధికంగా సాగుచేయడం వల్ల అదనపు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని నిల్వలు పెంచే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆదివారం నుంచి లిలిజానకిపురం, సీతానగరంలిలి సహా మరిన్ని కేంద్రాల ద్వారా యూరియా అందజేస్తామని తెలిపారు. రైతులు అవసరం మేరకే యూరియా వాడాలని, అలాగే నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

**టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం**

**ముంబైలో క్షేమంగా దిగిన విమానం**

ముంబై : ఓ స్పైస్‌జెట్ విమానానికి ఊహించని ప్రమాదం ఎదురైంది. టేకాఫ్ సమయంలోనే విమాన చక్రాల్లో ఒకటి ఊడిపోయింది. అయినప్పటికీ ప్రయాణాన్ని కొనసాగించిన ఆ విమానం ముంబయి విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది. దీంతో ప్రయాణికులు సహా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ముందస్తుగా ఎమర్జెన్సీ ప్రకటించిన అధికారులు సంబంధిత చర్యలు చేపట్టారు. విమాన ల్యాండింగ్‌కు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుజరాత్‌లోని కండ్లా నుంచి ముంబయికి క్యూ400 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 75 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే విమాన చక్రాల్లో ఒకటి రన్‌వేపైనే ఊడిపోయింది. విమానం నుంచి ఏదో వస్తువు పడినట్లు– గుర్తించిన ఎయిర్‌పోర్టు టవర్ కంట్రోల్ అధికారులు.. రన్‌వేపైకి తనిఖీ బృందాలను పంపించారు. విమానం –టైరు అని గుర్తించిన వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబయి విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. కుడివైపు ఉన్న రెండు– టైర్లలో ఒకటి ఊడిపోయినట్లు– సమాచారం. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్లు–.. సురక్షితంగా దించారు. ఈ ఘటనను విమానయాన సంస్థ ధ్రువీకరించింది. విమానం సొంతశక్తితోనే –టె–ర్మినల్‌కు చేరుకుందని, ప్రయాణికులు సురక్షితంగా దిగారని వెల్లడించింది.

# ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తాం**

**4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా**

**రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతాం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

కాకినాడ : రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. శుక్రవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు– అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు– చెప్పారు. అంచనాలకు మించి సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు– తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డియంలు, డిఎస్ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025–26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్దేశిరచారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025–26 ఖరీఫ్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాల్లో ధాన్యం మార్కెటుక వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియను రైతులకు ఎటు–వంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025–26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీ–లను ఆ÷–లనైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందించిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆలనైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్రైట్లు– మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా డియం గణేశ్ కుమార్, ఏలూరు డియం పిఎస్ఆర్ మూర్తి ఆయా జిల్లాలలో ఖరీఫ్ ధాన్యం సేకరణకు చేపట్టిన చర్యలనువివరించారు.

## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

**రాహుల్‌కు కెటిఆర్ గట్టి సవాల్**

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు–న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ–ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు– చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు

## నేపాల్‌లో చిక్కుకున్న 44మంది నంద్యాల వాసులు

**తమవారిని రప్పించాలంటూ మంత్రి ఫరూఖ్‌కు వినతి**

**వెంటనే అధికారులతో మాట్లాడిన మంత్రి ఫరూక్**

నంద్యాల:నేపాల్‌లో 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర ఉద్రిక్తతలు, విధ్వంసానికి దారి తీసింది.. నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుండగా.. ఈ సమయంలో.. ఏపీకి చెందిన మరో 44మంది టూరిస్టులు అక్కడ చిక్కుకున్న వార్తలు కలవరపెడుతున్నాయి.. నంద్యాల నుండి ముక్తినాథ్ యాత్రకు వెళ్లి , నేపాల్ లో చిక్కుకున్నారు 44 మంది యాత్రికుల బృందం.. దీంతో, మంత్రి ఫారూఖ్ ను యాత్రికుల కుటుంబ సభ్యులు ఆశ్రయించారు.. వెంటనే హోంమంత్రి అనిత , జిల్లా కలెక్టర్ రాజకుమారితో మాట్లాడిన మంత్రి ఫరూక్.. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.. ఇక, 14వ తేదీన యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు– చేశారు కలెక్టర్ రాజకుమారి.. అయితే, షోలే ట్రావెల్స్ ద్వారా 3వ తేదీన 12 రోజుల ముక్తినాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లింది 44 మంది భక్తుల బృందం.. ఈ టీమ్‌లో నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, పోరుమావిళ్ల, సున్నిపెంటవాసులు ఉన్నట్టుగా చెబుతున్నారు.. నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. రాజధాని ఖాట్మాండ్ లో రెండు రోజులుగా రూమ్‌లకే పరిమితమయ్యారు యాత్రకులు.. మొత్తంగా మంత్రి ఫారూఖ్ చొరవతో యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు– జరుగుతున్నాయి.. రేపు ఖాట్మాండ్ నుండి నేపాల్ – ఇండియా సరిహద్దుల్లోని భైరవ్ ప్రాంతానికి విమానంలో బయలుదేరనున్నారు యాత్రికులు.. అక్కడినుండి వోల్వా బస్సులో యూపీలోని గోరకపూర్ కు , అక్కడి నుండి విమానంలో హైదరాబాద్ కు వస్తారు.. ఈ నెల 14వ తేదీ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనుంది యాత్రికుల బృందం.. యాత్రికులు క్షేమంగా ఉన్నారని , కుటుంబ సభ్యులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఫరూఖ్ అన్నారు ..

## మూడు రాజధానులు కాదు..వికేంద్రీకరణ అన్నాం

అమరావాతి : రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని ఢీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999